TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 24 శుక్రవారం 4 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in






## మూసీ బాధితుల కోసం ఓ
# 500 కోట్లు ఇవ్వండి

- 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా
- మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే
- పదేళ్ల పాటు అప్పులు ..తిప్పలు తప్ప మరోటి లేదు
- తప్పులు...అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
- బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్



హైదరాబాద్, (అక్టోబర్ 3) : హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం

మిగతా 7లో...

## జైళ్లలో కుల వివక్షపై సుప్రీం కోర్టు
# చారిత్రక తీర్పు




ఢిల్లీ (అక్టోబర్ 3) : జైలు మాన్యువల్స్‌లో క్యాస్ట్ కాలమ్‌ను తొలగించాలని కేంద్రం, రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. చిన్న కులాల ఖైదీలతో మరుగుదొడ్లు కడిగించడం వంటి స్కావెంజింగ్ పనులు, అగ్ర కులాల వారికి వంట పనుల కేటాయింపు వివక్షే అవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. జైళ్లలో కుల ఆధారిత వివక్ష, విభజన ఉందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారించిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి చర్యలు అంటరానితనం కిందకే వస్తాయని పేర్కొంది. కులం ఆధారంగా ఖైదీలను వేరుగా ఉంచడం మార్పు తీసుకురాదని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించడం వలసవాద వ్యవస్థకు చిహ్నమని వెల్లడించింది.

ఆర్టికల్ 15 ఉల్లంఘనే..

"కొన్ని రాష్ట్రాల్లో కులం ఆధారంగా ఖైదీలకు పనులను అప్పగిస్తున్నారు. జైలులో గదుల కేటాయింపునకు సంబంధించిన నిబంధనలు సరికావు. షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. కింది కులాల ఖైదీలకు మాత్రమే శుభ్రపరిచే

2లో

## కెటిఆర్‌ను వదలని కొండా సురేఖ

- కెసిఆర్ కనిపించకపోవడంలో కెటిఆర్ పాత్ర
- ఫామ్‌హౌజ్‌లో ఏమైనా చేశాడేమోనని అనుమానం
- ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పెట్టాలని సూచన
- మరోమారు ఘాటు విమర్శలు చేసిన మంత్రి



సిద్దిపేట, (అక్టోబర్ 3) : భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై

మిగతా 2లో...



# టీటీడీ లడ్డూ వివాదం
## ఒక్కొక్కటిగా నిజాలు వెలుగులోకి

అమరావతి, (అక్టోబర్ 3) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో టీటీడీకి సరఫరా చేసిన కల్తీ నెయ్యి అంశంలో నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. గురువారం మీడియాతో ... ఏఆర్ ఫుడ్స్ కంపెనీకి నెలకు వెయ్యి టన్నుల నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేదని టీటీడీ టెక్నికల్ టీమ్ నవంబర్ 8, 2023న తేల్చిందన్నారు. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెలకు ఉత్పత్తి చేసే నెయ్యి కేవలం రూ. 16 టన్నులు మాత్రమేనని టీటీడీ టెక్నికల్ కమిటీ నిర్ధారించిందని తెలిపారు. ఇలాంటి కంపెనీ నెలకు వెయ్యి టన్నుల నెయ్యిని ఎలా సరఫరా చేయగలదో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఏఆర్ ఫుడ్స్‌పై ప్రశ్నలు..

ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెయ్యి స్టోరేజి ట్యాంకు కెపాసిటీ కేవలం 6 టన్నులని వెల్లడించారు. 6 టన్నుల నెయ్యితో 16 టన్నుల కెపాసిటీ గల లారీలను ఏఆర్ ఫుడ్స్ ఎలా నింపగలదని ప్రశ్నించారు. ఏఆర్ ఫుడ్స్ నుంచి నెయ్యితో బయలుదేరిన లారీలు 500 కిలోమీటర్ల దూరాన్ని వారం నుంచి 9 రోజులు

మిగతా 2 లో

## కొండా సురేఖ మాటలు వింటే అసహ్యం వేస్తోంది



హైదరాబాద్, (అక్టోబర్ 3) : అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆరే కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తోంది. ఈ వ్యాఖ్యలను ప్రతీఒక్కరూ ఖండిస్తున్నారు. సినీ ప్రముఖులు మంత్రి వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొండా

2లో

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు
# భూమి ఇవ్వాలి

- తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపి ఈటెల రాజేందర్



హైదరాబాద్, (అక్టోబర్ 3) : ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన

2లో

## కూటమి ప్రభుత్వంపై ఎంపీ అవినాష్ రెడ్డి
# కామెంట్స్



కడప (అక్టోబర్ 3) : కూటమి ప్రభుత్వంపై కడప ఎంపీ అవినాష్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ సంవత్సరం కూటమి

మిగతా 2లో...

# రియల్ వ్యాపారం చేస్తున్న రేవంత్ రెడ్డి



- ఫోర్త్ సిటీ ఓ కల్పిత నగరం మాత్రమే
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్య

హైదరాబాద్, (అక్టోబర్ 3) : సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 69 కిలోమీటర్ల మేర మెట్రోను పూర్తి చేసి ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మెట్రో రైలును రాయదుర్గం నుంచి శంషాబాద్

మిగతా 2లో...

## రైతుల భూములను లాక్కుంటే
# చూస్తూ ఊరుకోం

### హరీష్‌రావు మాస్ వార్నింగ్



హైదరాబాద్ (అక్టోబర్ 3) : రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని

2లో

# సంపాదకీయం

## ‘ఎర్రగుర్తులు’ పెట్టడానికి ఎందుకు తొందర?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం, తెలంగాణ సర్కారుకు రాష్ట్ర హైకోర్టు తగిన విధంగా వడ్డింపులు చేశాయి. రెండు చోట్లా జరిగినవి వేరు వేరు అయినా, వాటి మంచి చెడ్డలు ఏమయినా, న్యాయసందేశంలో ఉమ్మడి అంశం ఒకటే, “అత్యుత్సాహం మంచిది కాదు.” పాలకులు వాళ్ల రాజకీయ అవసరం కోసమో, ‘అభివృద్ధి’ పందెంలో భాగంగానో తూకం తప్పి దూకుడుగా పరుగులెత్తుతారు. స్పీడ్ బ్రేకర్లుండడం వారికి, ప్రజలకూ కూడా ఆరోగ్యకరం. రాజకీయానుభవం, నాయకత్వ ప్రతిభ తప్ప పాలనానుభవం లేని రేవంత్‌రెడ్డి ఆలోచనలో కొంత అవగాహన లోపిస్తే అర్థం చేసుకోవచ్చు. మంచీచెడ్డా చెప్పవలసిన సచివులు, సహచరులు, సలహాదారులు వారి విధి నిర్వహణలో విఫలం కావడం ఏ మాత్రం క్షమించలేని విషయం. ఆక్రందనల, శాపనార్థాల విడియోలు వైరల్ కాకముందే, ఆత్మహత్యలు జరగక ముందే ‘గాలి మార్పు’ను వార్తాహరులు గమనించి, ఏలికల చెవిన వేసి ఉండవలసింది. వారం వారం రేటింగ్ ఇచ్చే అభిప్రాయసేకరణలు మన దేశంలో జరగవు కానీ, జరిగితే కనుక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠ రెండు వారాల కిందటికి, ఇప్పటికీ చాలా మారి ఉంటుంది. బలమైన ప్రతిపక్షం, కాచుక్కూర్చున్న జాతీయపక్షమూ ఉన్నచోట, ఇంత అజాగ్రత్త పనికిరాదు. చినుకు పడగానే చిరాకుగా తయారయ్యే హైదరాబాద్ ట్రాఫిక్‌కు కారణం, వర్షపునీరు ప్రవహించే దారులు మూసుకుపోవడమేనని, చిన్నాచితకా జలాశయాల చుట్టూ ఆక్రమణలూ, ఎవరికివారు మట్టి గుమ్మరించి పెంచుకునే ఎత్తులతో అష్టావక్రంగా తయారయిన వీధులూ వానాకాలం నగరజీవితాన్ని నానా ఛిద్రం చేస్తున్నాయని ప్రజలలో గుర్తింపు పెరిగింది. ప్రతి ఏటా, వర్షం కురియగానే పాతచెరువులు ప్రత్యక్షమై, ఆక్రమణలను బహిరంగపరుస్తున్నాయి. ప్రముఖ సినీనటుడి ఉల్లంఘన మీద బుల్‌డోజర్ నడిపిస్తే జనం ఓహో అనుకున్నారు. ఎడాపెడా బిల్డింగులు కూలుస్తుంటే, ఎంతటివారినైనా ఖాతరుచేయని బుల్‌డోజర్‌గా కళ్లు విప్పార్చి చూశారు. ఆ రెండు రోజుల సాహసం తెచ్చిన ప్రతిష్ఠ మీద హైదరాబాద్ ప్రజలు కొంతకాలం హైడ్రాను భరించారు. ఆ తరువాత కొంత ‘దృశ్యం’ మారుతూ వచ్చింది. పేదవా ళ్లుగా, దిగువ మధ్యతరగతి జీవులుగా కనిపిస్తున్న మనుషులు బేలగా, దీనంగా ఆర్తనాదాలు చేస్తుంటే చూడడం కష్టం. ప్రభుత్వం చెబుతున్న ఆదర్శానికి వాస్తవానికీ పొంతన కుదరనప్పుడు, పెదవి విరుపు మొదలయింది. కోర్టును ఖాతరు చేయని కూల్చివేతలు సహజంగానే అహంకారాన్ని ధ్వనించాయి. హైదరాబాద్‌లో ఉండిన జలమార్గాలు, జలాశయాలు అన్నీ మూసీ ప్రవాహ వ్యవస్థలోనివే. నగరానికి ఒక ఎత్తుపల్లాల, చెట్టూ చేమల నైసర్గికత ఉంటుంది. నీరు పల్లానికి ప్రవహిస్తుంది. మనుషులు తమ అవసరాల కోసం కొన్ని చోట్ల నీటిని నిలుపుకుంటారు. తక్కిన నీటిని జాగ్రత్తగా వెలుపలికి పంపాలి. ఇది కూడా నదేనా, అని వెక్కిరించేవాళ్లుంటారు కానీ, ఇది నాలుగువందలేళ్ల పైచిలుకు చరిత్రలో అనేకమార్లు తన ఉధృతరూపాన్ని ప్రదర్శించింది. 1908, మనకు తెలిసిన తాజా ‘ముచికుందానది జలప్రళయము’. ఆ తరువాత నగరానికి వరద నివారణ వ్యవస్థ ఒకటి ఏర్పడింది. అప్పటి జనాభాను, నగరభూభాగాన్ని దృష్టిలో పెట్టుకున్నది ఆ వ్యవస్థ ప్రణాళిక. నాలుగు దశాబ్దాలు గడిచేసరికి చాలనితనం ఎదురైంది. సంస్థాన కాలంలో ఉండిన పట్టింపు, విధాన వేగం, హైదరాబాద్‌కు స్వతంత్ర భారతంలో లభించలేదు. అందరూ ఈ నగరాన్ని ఆబగా అనుభవించాలనుకోవడమే తప్ప, దీని మీద పడిన ఒత్తిడిని, పెరుగుతున్న మంచి నీటి కొరతను, మురుగునీటి తీవ్రతని తగ్గించాలని చూడలేదు. నగరాన్ని తాము గొప్పగా తీర్చిదిద్దామని చెప్పుకోవాలన్న ఆత్రుతే తప్ప, హైదరాబాద్ ఆత్మ కాంక్రీట్ అరణ్యంలో, సహజీవన రాహిత్యంలో అణగారిపోతున్నదన్న గుర్తింపు ఏలికలకు లేకపోయింది. ఈ అవకతవక బీభత్స గందరగోళ అభివృద్ధిలో, టౌన్ ప్లానింగ్ ఎగిరిపోయింది, నాలుగు గజాల నేలలో నిలబడడం నిరుపేదలకు ప్రాణావసరమైంది, వెంచర్లు వెంచర్లుగా కంచెలు కట్టి కబ్జాచేయడం పెద్దలకు దర్జా అయిపోయింది.

## కొండా సురేఖ మాటలు వింటే అసహ్యం వేస్తోంది

సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందన్నారు. కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి చిత్రీకరించారన్నారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

ఆ వివరాలు చెప్పాల్సిందే..

మంత్రి పొంగులేటి కుమారుడి చేతి వాచ్ వ్యవహారంలో ఈడీ రైడ్స్ జరిగాయని బీఆర్ఎస్ నేత అన్నారు. పొంగులేటి ఇంట్లో 1600 కోట్లు దొరికినట్లు ప్రచారం జరిగిందని.. బంగారం పెద్ద మొత్తంలో దొరికినట్లు తెలిస్తుందన్నారు. పొంగులేటి నివాసంలో ఏం దొరికిందో ఈడీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లెక్కకు మించిన ఆదాయం దొరికితే ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రైడ్స్ తర్వాత గౌతమ్ ఆదానీ, పొంగులేటి, సునీల్ కనుగోలు ఐటీసీ కోహినూర్‌లో భేటీ అయ్యారని తెలిపారు. గౌతమ్ ఆదానీని అడ్డం పెట్టుకుని ఈడీ కేసుల నుంచి పొంగులేటి బయటపడే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీజేపీతో అంటకాగే వ్యాపారవేత్తతో కాంగ్రెస్ నేతలకు ఏం పని అని అడిగారు. ప్రభుత్వపరమైన మీటింగ్ అయితే హోటల్‌లో ఎందుకు కలిశారని నిలదీశారు.

## రైతుల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోం

గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. ‘రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా’ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(గురువారం) తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ’ గరీబీ హఠావో’ అంటే రేవంత్ కిసాన్ హఠావో’ అంటున్నారని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని ఫైర్ అయ్యారు. న్యాల్‌కల్ మండలంలో తలపెట్టిన ఫార్మాసిటీ భూసేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. అవసరమైతే గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్తామని హెచ్చరించారు. రైతుల పోరాటానికి అండగా ఉంటామని హామీఇచ్చారు. రైతుల జోలికి వస్తే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ శివారులో ఫార్మాసిటీ ఏర్పాటు చేయకుంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని కోరారు. మూసీని మంచిగా చేస్తానని ఫార్మాసిటీ పేరుతో మంజీరా నదిని కలుషితం చేస్తావా అని ప్రశ్నించారు. భూసేకరణను అడ్డుకుంటామని.... తానే వచ్చి బుల్డోజర్లకు ఎదురు నిలబడతానని అన్నారు. రేవంత్‌ది నకిలీ ఇందిరమ్మ పాలన అని విమర్శించారు. సీఎం కుర్చీ కోసం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు మారారని విమర్శించారు. పోరంబోకు, రాళ్లురప్పల భూముల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని.. వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డిని హరీష్‌రావు కోరారు.

## టీటీడీ లడ్డూ వివాదం... ఒక్కొక్కటిగా నిజాలు వెలుగులోకి...

ప్రయాణం చేయడం ఏంటని నిలదీశారు. ఏఆర్ ఫుడ్స్‌కు అంత నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేక నెయ్యి కల్తీ చేసి, సరఫరా చేసేందుకే ఇన్ని రోజుల సమయం పట్టిందని ఆరోపించారు. శ్రీవారి ప్రసాదాలకు వాడే నెయ్యిలో కూడా వైసీపీ నేతలు దోపిడీ చేసేందుకు ఏఆర్ ఫుడ్స్ డెయిరీని అడ్డుపెట్టుకున్నారని ఆధారాలు నిరూపిస్తున్నాయని మండిపడ్డారు.

అందుకే సిట్..

టీటీడీ టెక్నికల్ టీమ్ రిపోర్టులను కూడా ట్విట్టర్, ఇతర సోషల్ మీడియాలో జగన్ పోస్టు చేయాలన్నారు. సత్యమేవ జయతే అని చెబుతున్న జగన్.. తాము చూపించే ఆధారాలను ప్రజలకు చూపించగలరా అని ప్రశ్నించారు. రూ.39 కోట్ల నెయ్యి కాంట్రాక్టులో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, వాళ్లకు సపోర్ట్ చేసే అధికారులు పాపాలు చేశారని విమర్శించారు. వైసీపీ చేసిన పాపాలను నిగ్గు తేల్చడానికి కూటమి ప్రభుత్వం సిట్ వేసిందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో త్వరలోనే నెయ్యి కల్తీకి పాల్పడిన దుర్మార్గులను ప్రజల ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.

భక్తులకు పక్కదారి పట్టించేలా.

జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి, శ్రీవారి ప్రసాదాల్లో ఎవరెవరు ఎంత దోచుకున్నారో అన్నీ త్వరలోనే కక్కిస్తానని అన్నారు. ఫ్యాటీ యాసిడ్ టెస్ట్ పరికరాలు లేవు గనుకనే ఎన్డీడీబీకి నెయ్యిని టెస్టింగ్‌కు పంపాల్సి వచ్చిందని టీటీడీ చెబుతోందన్నారు. వైసీపీ నేతలు తమ పాపాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను, శ్రీవారి భక్తులను ప్రక్కదారి పట్టించేలా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. వైసీపీ చేసిన పాపాలను ప్రక్షాళన చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. స్వచ్ఛమైన నందిని నెయ్యితోనే శ్రీవారి ప్రసాదాలు తయారు చేపిస్తున్నామని.. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై ఎంపీ అవినాష్ రెడ్డి కామెంట్స్

ప్రభుత్వం నిర్వాకంవల్ల రాష్ట్రంలో 750 మెడికల్ సీట్లు కోల్పోయామని, పులివెందులకు ఈ ఏడాది 150 మెడికల్ సీట్లు వస్తే 50 సీట్లు వద్దని చెప్పారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నడిపే ఉద్దేశం లేదని, వారి దృష్టి అంతా ప్రైవేట్ మెడికల్ కలేజీల మీదే ఉందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కడప పర్యటనకు వచ్చిన ఆరో గ్యశాఖ మంత్రి కేవలం జగన్మో హన్ రెడ్డిని దూషించడానికి వచ్చినట్లుందన్నారు. పెంచిన 50 సీట్లు వస్తే జగన్మో హన్ రెడ్డికి పేరు వస్తుందనే ఉద్దేశంతో 50 సీట్లు వద్దని చెప్పిందన్నారు. ఈ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల పెంచిన మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారన్నారు. మెడికల్ సీట్ల గురించి మంత్రిని అడిగితే జగన్మోహన్ రెడ్డిని దూషిస్తారని అవినాష్ రెడ్డి అన్నారు. కాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అరాచకపాలన నడుస్తోందంటూ కడప ఎంపీ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. వంద రోజుల పాలనలో పులివెందులతో పాటు జిల్లా వైసీపీ నేతలపై దాడులు చేస్తున్నారని.. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని అన్నారు. వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం అసంతృప్తిని మూట గట్టుకుందని అవినాష్ రెడ్డి తెలిపారు. పులివెందులలో ఇష్టానుసారంగా మట్కా, జూదం నడిపిస్తున్నారని అవినాష్ రెడ్డి ఆరోపించారు. గత వంద రోజుల్లోనే దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వైసీపీ కార్యకర్త రాంగోపాల్ రెడ్డిని నడిరోడ్డుపై కొట్టుకుంటూ టీడీపీ ఆఫీస్‌కు తీసుకెళ్ళారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో పులివెందుల ప్రశాంతంగా ఉండేదన్నారు. పులివెందులలో అభివృద్ధి సంక్షేమం తప్ప ఇలాంటి సంస్కృతి లేదన్నారు. లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పులివెందులకు కొత్తగా చేయాల్సింది ఏమీ లేదన్నారు. పులివెందులలో జగన్ చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే చాలని అవినాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. పులివెందులలో ఎంతో అద్భుతంగా నిర్మించిన మెడికల్ కాలేజ్‌కు అడ్మిషన్లు రాకుండా చేసింది కూటమి ప్రభుత్వం అంటూ అవినాష్ రెడ్డి మరోసారి ఆరోపించారు. వి కొత్తపల్లె గ్రామంలో వీఆర్ఏ నరసింహ అనే వ్యక్తిని జిలెటిన్ స్టిక్స్ పేల్చి హత్య చేశారన్నారు. పులివెందులలో విచ్చలవిడిగా డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్స్ లభిస్తున్నాయన్నారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవాలని రెవెన్యూ అధికారులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని చెప్పారు. తిరుమల లడ్డు వివాదంపై సుప్రీంకోర్టు స్పష్టమైన వ్యాఖ్యలు చేసిందన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన చంద్రబాబు బురదజల్లే విధంగా మాట్లాడటం దేశ వ్యాప్తంగా చూశారని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.

## రియల్ వ్యాపారం చేస్తున్న రేవంత్ రెడ్డి

ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. రెండవ దశ మెట్రో పనులకు రూ.24 వేల కోట్లు బ్జడెట్ పెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.11 కోట్లు బడ్జెట్‌లో పెట్టిందన్నారు. ఫోర్త్ సిటీ ఒక కల్పిత నగరం అని.. ఫోర్త్ సిటీ అంటే పేపర్ పైన లేని నగరం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఫోర్త్ సిటీకి మెట్రో తీసుకువెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఊహల నగరం కోసం హైదరాబాద్ నగరాన్ని సీఎం రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ దందా కోసమే ఫోర్త్ సిటీ అని సీఎం అంటున్నారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో అవసరం ఉందని గతంలో ఎంపీగా రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను రేవంత్ మోసం చేశారన్నారు. రియల్ ఎస్టేట్ కోసమే మూసీ బ్యూటిఫికేషన్ అని సీఎం అంటున్నారని.. రేవంత్ రెడ్డి నిర్ణయాలతో ప్రజల భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. హైదరాబాద్ హెల్త్ సిటీ గురించి ప్రభుత్వానికి ఊసే లేదన్నారు. హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి క్లారిటీ లేదని.. సిటీ నుంచి ఒక్క మంత్రి లేరన్నారు. ప్రజాపాలన పేరుతో రేవంత్ రెడ్డి ఎవరిని కలుస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో పాలన పడకేసిందని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.

## జైళ్లలో కుల వివక్షపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు

పని, అగ్రవర్ణ ఖైదీలకు వంట పనులు ఇవ్వడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించడమే. అభ్యంతరకరంగా ఉన్న నిబంధనలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మూడు నెలల్లో మార్చాలి. ఈ నిర్ణయం అమలుకు సంబంధించిన నివేదికను కూడా కోర్టులో సమర్పించాలి” అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఖైదీలపై వివక్షకు కులం కారణం కారాదని, అలాంటి వాటిని అనుమతించేది లేదని తెలిపింది. పని విషయంలో అందరికీ సమాన హక్కు కల్పించాలని వివరించింది. ప్రమాదకరంగా ఉన్న మురుగునీటి ట్యాంకులను శుభ్రం చేసే పనులకు ఖైదీలను అనుమతించకూడదని సూచించింది. ఒక కులం వారినే స్వీపర్లుగా ఎంపిక చేయటం సమానత్వ హక్కుకు వ్యతిరేకమని వివరించింది.

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నా యంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులంతా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని రాజేందర్ హామీ ఇచ్చారు.

## కెటిఆర్‌ను వదలని కొండా సురేఖ

పిచ్చి రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆరే ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కేటీఆర్ సీఎం అనుకుని పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. భారాస ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయనే. బడ్జెట్ రోజు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. భారాస నుంచి భాజపాకు క్రాస్ ఓటింగ్ జరిగిందని కొండా సురేఖ ఆరోపించారు. కేటీఆర్‌కి పదవి కాంక్ష ఎక్కువ.. కేసీఆర్‌ని ఫామ్ హౌజ్ లోపల కేటీఆర్ గొంతు పిసికిండో ఏమోనన్న అనుమానం వస్తుందని తీన్మార్ మల్లన్న అంటున్నారు. మరీ తీన్మార్ మల్లన్న అనుమానం వ్యక్తం చేసినట్లు ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ఏమో కానీ.. గత కొన్ని రోజులుగా కేసీఆర్ మాత్రం కనిపించడం లేదని మంత్రి సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. గజ్వేల్ నియోజవర్గం నుండి గెలిచిన వ్యక్తి సలహాలు ఇవ్వమంటే ఎక్కడున్నాడో తెలియదని.. మిమ్మల్ని గెలిపించిన గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలని కేసీఆర్‌ని నిలదీశారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టమని కోరుతున్నానని గజ్వేల్ ప్రజలకు సూచించారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలువలేకపోయిందనే భావన నాలో ఉందన్నారు. బీజేపీకి బీఆరెస్ అమ్ముడు పోవడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మెదక్‌లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత జైల్ నుండి బయటికి రావడం కోసం చీకటి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. మెదక్‌లో మేము గెలువకున్న సరే బీజేపీని గెలిపించాలనే విధంగా బీఆర్ఎస్ పని చేసిందని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేయడానికి మేము ముందుకు పోతుంటే.. పనికి మాలిన సోషల్ మీడియాతో కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలుకావడానికి ప్రధాన కారణం కేటీఆర్ అని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్‌కి మతిభ్రమించి తిరుగుతున్నాడని ఫైర్ అయ్యారు. హైడ్రా, మూసీ అంటూ కేటీఆర్ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపు తున్నాడని.. అస్సలు మూసీ ప్రక్షాళనకు తెరలేపింది బీఆర్ఎస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకిస్తూ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపితే ఊపేక్షించబోమని.. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని ఉండాలన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# రవాణా రంగంపై వేధింపులు తగ్గించాలి

**-కేంద్ర మంత్రి నితిన్ గడకరిని కలిసిన తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్**

**-ఓవర్‌లోడ్ నుండి నెలవారీ మామూళ్లను అక్రమంగా వసూలు**

**-పెంచిన ఫాస్ట్ ట్యాగ్ రుసుమును తగ్గించండి**



**ఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:** రవాణా రంగంలో నానాటికి వేధింపులతో పాటు పెరుగుతున్న ధరలు, ఇంకా వేధింపులు తదితర అంశాలపై చర్యలు తీసుకొని రవాణా రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి అక్బర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి వినతిపత్రం సమర్పించినట్టు రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ మీడియాకు తెలిపారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్న తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి అక్బర్ కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పలు ముఖ్యమైన అంశాలను పేర్కొంటూ కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో లోడ్ లారీ డ్రైవర్లను వేధించడం, ఎక్కువ మొత్తంలో వసూళ్లు చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి దృష్టికి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఇప్పటికే గుజరాత్, ఆంధ్రప్రదేశ్ కష్టాలతో రవాణా రంగం కుదిలైందని, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితమే ట్యాగ్ రుసుము ఎక్కువగా పెంచడం వల్ల రవాణా రంగంలో లారీలు నడవాలంటే అతి కష్టంగా నిర్వహణ భారం అవుతుందని పేర్కొన్నారు. రవాణా రంగం ప్రస్తుతం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నధని తెలంగాణ, కర్ణాటక వంటి ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద అక్రమ వసూలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. మహారాష్ట్రలో కూడా లారీల వద్ద సంబంధిత ఏజెంట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారనీ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. చెక్ చెక్ పోస్ట్ యొక్క నియమాలు మరియు నిబంధనలు అమలుకోవడం లేదని క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. ఉస్మానాబాద్‌లోని ఓమర్గా చెక్‌పోస్టు వద్ద పరిస్థితి క్లిష్టంగా ఉందని ఓవర్‌లోడ్ నుండి నెలవారీ మామూళ్లను తెలంగాణ లారీల వద్ద అక్రమంగా వసూలు చేస్తున్నరని పేర్కొన్నారు. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ మొదలైన ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని నెలల క్రితం పెంచిన ఫాస్ట్ ట్యాగ్ రుసుమును వెంటనే తగ్గించాలని అలాగే డీజిల్, ఫాస్ట్ ట్యాగ్, ఇన్సూరెన్స్, టైర్లు మొదలైనవాటికి ప్రభుత్వం అత్యధిక పన్నులు పెంచినట్లు చెప్పారు. వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంలో దయతో తమ రవాణా రంగాన్ని చూడవలసిందిగా అభ్యర్థించినట్టు తెలిపారు. మానవతా దృక్పథంతో ఈ విషయంపై పరిశీలించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. అనవసరంగా ఉన్న చెక్ పోస్ట్‌లను మూసివేసి రవాణా రంగం కష్టాలను తగ్గించాలని కోరారు.

# ఈ అంశానికి సినీ ప్రముఖులు ముగింపు పలికితే మంచిది

**-టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ ప్రముఖుల ఆగ్రహం.**

**- ఇప్పటికే మంత్రి తన వ్యాఖ్యలను ఉప సంహారించు కున్నారన్న టీపీసీసీ చీఫ్.**

**- ఇరువైపులా మహిళలు ఉన్న విషయాన్ని సినీ ప్రముఖులు గుర్తించాలని విజ్ఞప్తి**




**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** మంత్రి కొండా సురేఖ సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల గురించి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. అవి తాను అనుకోకుండా చేసిన వ్యాఖ్యలని, వాటిని ఉపసంహరించుకున్నట్లు సురేఖ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనిపై మీడియాతో చెప్పడంతో పాటు ఎక్స్ వేదికగా కూడా మంత్రి పోస్టు పెట్టారని తెలిపారు. అందుకే సినీ ప్రముఖులు ఈ అంశానికి ముగింపు పలకాలని కోరారు. మహిళల పట్ల కేటీఆర్ చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడం తప్పితే.. ఎవరి మనోభావాల్నీ దెబ్బతీయడం తన ఉద్దేశం కాదని సురేఖ పేర్కొన్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇరువైపులా కూడా మహిళలు ఉన్న విషయాన్ని సినీ ప్రముఖులు గుర్తించాలని కోరారు. మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఓ సోదరికి ఓ సోదరుడిగా నూలుపోగు దండ వేసిన విధానాన్ని ట్రోల్ చేయడం జరిగింది. దీన్ని సినిమావాళ్లు కూడా చూసి ఉండొచ్చు. దీంతో ఆ మహిళ ఎంత బాధపడ్డారో ఆలోచించండి. బేషరతుగా సురేఖ తన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకున్నారు. ఇకపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి” అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.



# అధికార ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

**• ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే అధికార ప్రతిపక్షాలు దాగుడుమూతల రాజకీయాలు చేస్తున్నాయి**

**• మెట్టు శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు నవభారత్ నిర్మాన్ యువసేన**

మెదక్,తెలంగాణ ముచ్చట్లు: అధికార ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే అధికార ప్రతిపక్షాలు దాగుడుమూతల రాజకీయాలు చేస్తున్నాయని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుశ్రీధర్ విమర్శించారు వ్యక్తిగత ఆరోపణలు వ్యక్తిగత దూషణలతో రాష్ట్రం పరువును తీస్తున్నారని ప్రజలు సీజనల్ వ్యాధులతో భాధపడుతూ ఆస్పత్రులపాలవుతుంటే ప్రభుత్వ ప్రతిపక్షాలు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి సామాన్యుడు ప్రవేటు ఆస్పత్రికి వెళ్తే టెస్టులు మెడిసిన్ల కోసం వేలాదిరుపాయల బిల్లులు వసూలు చేస్తున్నారని మెట్టుశ్రీధర్ అన్నారు విద్య వైద్యం సామాన్యప్రజానికానికి పెనుభారంగా మారిందని వాటిని నియంత్రించే వ్యవస్థలు లేకపోవడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని విద్యావైద్యాన్ని వ్యాపారదోరనితో కాకుండా మానవతా దృక్పతంతో చూసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ కోరారు ఇప్పటికైనా ప్రభుత్వ ప్రతిపక్షాలు ప్రజాసమస్యలపై దృష్టి సారిస్తే బావుంటుందని హితవు పలికారు.

# ఝాన్సి రెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**హైద్రాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** పాలకుర్తి నియోజకవర్గం,తొర్రూరు పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హీరోయిన్ ప్రియాంక మోహన్ తో కలిసి వెళ్ళిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి.కాసం షాపింగ్ మాల్ ముందు ఏర్పాటుచేసిన వేదికపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో వేదిక ఒక్కసారే కుప్పకూలగా ఝాన్సీరెడ్డి కాలుకు తీవ్ర గాయం కాగా హుటాహుటిన హైద్రాబాద్ లోని అపోలో హాస్పిటల్ కు తరలించిన విషయం తెలిసిందే.అందులో భాగంగానే విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపి రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి అపోలో హాస్పిటల్ కు వెళ్ళి ఆమెను పరామర్శించారు.వారి వెంట ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులున్నారు.

# భారీ మోసాన్ని విఫలం చేసిన కెనరా బ్యాంకు




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం నగరంలోని జుబిలిపుర కెనరా బ్యాంక్ శాఖలో ఒక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ గ్రూపులకి సంబంధించిన మెప్మ ఆర్పీ చేసిన విఫలయత్నం నిర్వీరపరిచింది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం నగరంలోని కెనరా బ్యాంక్ కి గత కొన్ని రోజులక్రితం వేరే బ్యాంక్ లోని హెల్ప్ గ్రూప్ లోన్ లని టేకోవర్ చేసికొని లోన్ సౌకర్యం కల్పించాలని విన్నపాలు వచ్చాయి. బ్యాంక్ వారు నియమాలనుగుణంగా కావల్సిన పత్రాలని సమర్పించాలని సూచించారు. తదుపరి అవసరమైన పరిశీలన చేసి బ్యాంక్ లోన్ మంజూరు చేసారు. ఈ ప్రక్రియలో భాగంగా గ్రూప్ సభ్యుల ఖాతాలోకి జమ చేయవలసిన సమయంలో కెనరా బ్యాంక్ సిబ్బంది గ్రూప్ సభ్యులను విచారిస్తుండగా, గ్రూప్ లీడర్లు తమకు 20 లక్షల రుణం మంజూరు అయినట్టు మెసేజ్ వచ్చినదని కానీ వారికి 10 వేలు రూపాయలు సబ్సిడీ వచ్చింది, తిరిగి వాటిని చెల్లించవలసిన అవసరం లేదు అని మెప్మా రిసోర్స్ పర్సన్ చెప్పినట్లుగా తెలిపినట్లు గురు సభ్యులు బ్యాంక్ సిబ్బందికి తెలిపారు. తమకు ఈ లోన్ తో ఎటువంటి సంబంధం లేదని 20 లక్షల రుణం గురించి తమకు చెప్పకుండా 10000 సబ్సిడీ వస్తుందంటే మాత్రమే తాము అప్లికేషన్పై సంతకాలు పెట్టామని వారు వివరించారు. సభ్యుల సమాచారం మేరకు జరిగిన మోసపూరిత చర్యని బ్యాంక్ వారు గుర్తించి సంబంధిత మెప్మా ఖమ్మం విభాగం వారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేల భరోసా పొందారు. అటుపిమ్మట బ్యాంక్ సిబ్బంది అన్నీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లని ఉద్దేశిస్తూ, ఏ ఊరి నుండి అయిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు ఋణాలు అవసరం ఉన్నట్లయితే బ్యాంక్ వారిని నేరుగా సంప్రదించి లబ్ధి పొందగలరని సూచించారు. ఇట్టి మోసపూరిత చర్యని సకాలంలో గుర్తించి పెద్ద మోసాన్ని కెనరా బ్యాంకు చాకచక్యంగా స్పందించి నివారించగలిగారు. సకాలంలో కెనరా బ్యాంకు స్పందించిన తీరు అద్భుతం అని చెప్పవచ్చు. బ్యాంకు ఎంత జాగ్రత్త గా కస్టమర్ సేవలు అందిస్తున్నాయి అనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు. మోసానికి పాల్పడ్డ మెప్మా రిసోర్స్ పర్సన్ పై కెనరా బ్యాంక్ చట్టపరమైన చర్యల్ని తీసుకుంటామని తెలియజేసినది.

# పిడుగుపాటుకు విద్యార్థి మృతి

బాపట్ల,అక్టోబర్3 : బాపట్ల జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. దసరా సెలవుల కారణంగా అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఓ విద్యార్థిని పిడుగుపాటుకు గురై మరణించాడు. ఈ విషాద ఘటన బాపట్ల జిల్లా పాత చీరాలలో చోటు చేసుకుంది. ఫుడ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కోర్సు చదువుకుంటున్న విద్యార్థిని తులసీ రెండురోజుల క్రితం అమ్మమ్మ గ్రామానికి వచ్చింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఉరుములు, మెరుపులతో వర్షం పడుతుండడంతో ఆరేసిన దుస్తులు తెచ్చేందుకు తులసీ డాబా పైకి వెళ్లింది. అదే సమయంలో ఆమెపై పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న తెలంగాణ ముచ్చట్లు తెలుగు దిన పత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను.
94936 69669, 9391230209

# నిజాయితీగా కష్టపడితే విజయం తథ్యం




సర్వజ్ఞ విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సెక్రటరీ కే. సురేంద్ర మోహన్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** సర్వజ్ఞ విద్యార్థులతో ముఖాముఖిలో ఐ ఎ ఎస్ అధికారి సురేంద్ర మోహన్ రాష్ట్ర మైనింగ్, శాండ్ ప్రిన్సిపాల్ సెక్రటరీగా పనిచేస్తూ ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా ఖమ్మం వచ్చిన సందర్భంగా కొద్ది సేపు సర్వజ్ఞ విద్యార్థులతో కెరీర్ ప్లానింగ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి భవిష్యత్తు ప్రణాళికలను ఎర్పరుచుకోవలని దానికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు. అధ్యాపకులు చెప్పిన అంశాలను మరియు వారు నేర్పిన వివిధ రకాల అంశాలను జాగ్రత్తగా నేర్చుకోని వివిధ అంశాలపై సమగ్ర అవగాహనను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఇప్పుడున్న టెక్నాలజీ యుగంలో టెక్నాలజీ ని తమ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని దానిని దుర్వినియోగం చేయకూడదని తెలిపారు. తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన, ఆరాటం, కసి వుండాలని ఎట్టి పరిస్థితులలో లక్ష్యాన్ని సాధించడంలో వెనుకంజ వేయకూడదని ఆయన తెలిపారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా పట్టుదలతో ముందుకు వెళ్ళేవారు మాత్రమే విజేతలుగా మిగులుతారని ఆయన తెలిపారు. సాధారణ కుటుంబం నుండి ఇంతటి ఉన్నత స్థితికి రావడానికి తామెంత కృషిచేసింది, కష్టపడింది వివరించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యతు అందిస్తున్న సర్వజ్ఞ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఈ మధ్య నిర్వహించిన వివిధ క్రీడా పాటిల్లో జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో విజేతలుగా నిల్చిన సర్వజ్ఞ విద్యార్థులకు మెమొంటోలను అందచేసి వారిని అభినందించారు. చదువుతో పాటే క్రీడలలో కూడా ఇంత మంచి ప్రతిభను కనబరుస్తున్న సర్వజ్ఞ విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్వజ్ఞ డైరెక్టర్స్ ఆర్వి. నాగేంద్ర కుమార్, నీలిమ గార్లు మరియు టౌన్ ప్లానింగ్ అధికారి ఇటుకలా భాస్కర్ మరియు ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కడియంను కల్సిన మహిళలు



**తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్,** మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదేపాక సుధాకర్ బాబు ఆద్వ ర్యంలో గురువారంస్థానికశాసన సభ్యులు కడియం శ్రీహరినీ హన్మ కొండలోనివారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని గ్రామానికి బస్సు సౌక్యాన్ని కల్పించాలని అలాగే కస్నా తండా నుండి కూనూర్ బ్రిడ్జి వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కడియం పనులు త్వరలో ప్రారంభిస్తాం అని హామీ ఇచ్చారు.

# సకాలంలో ప్రభుత్వ సిబ్బంది విధులకు హాజరు కావాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్
## -కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** కలెక్టరేట్ లో కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాలలో పెండింగ్ ఫైల్స్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకొని, సకాలంలో వాటి డిస్పోజల్ కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది ఉదయం 10-30 గంటల వరకు లాగిన్ కావాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని, అదే విధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్ ఔట్ తప్పనిసరిగా కావాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పట్నం

**హైదరాబాద్,అక్టోబర్3 తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి గారు, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్ గారు , ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక కథనానికి స్పందన

## -స్పందించిన ధర్మసాగర్ ఎంపిడిఓ అనిల్
## -సత్వరమే సమస్య పరిష్కారం
## -మిషన్ భగీరథ పైప్ లీకేజీని అరికట్టిన జిపి సిబ్బంది




**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని తాటికాయల గ్రామా ఎస్సి కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి అయి మంచినీరు కలుషితం అవుతున్న విషయాన్నీ "మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి"అనే హెడ్డింగ్ తో గురువారం తెలంగాణ ముచ్చట్లు దినపత్రికలో ప్రచురించగా ధర్మసాగర్ ఎంపిడిఓ అనిల్ స్పందించి సత్వరవే సమస్యను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.తాటికాయల గ్రామా పంచాయితీ సిబ్బందితో గురువారం ఉదయాన్నే లీకేజి అవుతున్న పైప్ అతికించి లీకేజీని అరికట్టారు.సమస్య పరిస్కారం కోసం కృషి చేసిన తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక యాజమాన్యానికి , ఎంపిడిఓ అనిల్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి

- పట్టించుకోని అధికారులు
-కలుషితమవుతున్న మిషన్ భగీరథ మంచి నీరు
-పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆవేదన
-తాటికాయల గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం
-తాటికాయల గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా మిషన్ భగీరథ ఏఈ ఉండడం గమనార్హం

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు: మండలంలోని తాటికాయల గ్రామ ఎస్సి కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్లీకేజి అయి మంచి నీరు కలుషితమవుతుంది.గత కొన్ని నెలలుగా లీకేజి అవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులు,వైరల్ ఫీవర్స్ బాధపడుతు న్నమని,ఇలా మంచి నీరు కూడా కలుషితమయి మరిన్ని రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని,పలుమార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా మిషన్ భగీరథ ఏఈ ఉ ఒడడం గమనార్హం.స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని,ఇక మా గోడు వినేది ఎవరని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి అయి రోడ్డు పై నిలిచిన నీరు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు 03 Oct 2024-03 Oct 2024 - Page 6


# బీసీ కమిషన్ చైర్మన్ గోపిషెట్టి నిరంజన్ నీ కలిసిన ఆర్టీఐ కమిటీ



**హైదరాబాద్ ఎల్.బి నగర్,తెలంగాణ ముచ్చట్లు :** బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను, బీసీ కమిషన్ మెంబర్ తిరుమలగిరి సురేందర్ లను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నీ ఈ సందర్భంగా కోరారు. అక్టోబర్ నెల చివరలో నిర్వహించే ఆర్టీఐ ఆవిర్భావ వేడుకలకు,అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఆర్టిఐ అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, దీనికి మీ సహాయ సహకారాలు కావాలని విన్నవించారు. దీనికి ఆయన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెట్టడం ప్రజలకు ఆర్టీఐ గురించి వివరించే కార్యక్రమం పెట్టడం చాలా బాగుంటుందని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కార్యకర్త కుటుంబానికి చెక్కు అందచేత

**సిద్ధిపేట, తెలంగాణ ముచ్చట్లు :** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుటలో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో బీఆర్ఎస్ కార్యకర్త చింత నర్సింహులు మరణించగా, బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వం ద్వారా బీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆదేశం మేరకు మృతుని భార్య పద్మకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం ద్వారా తెలంగాణను సాధించుకోవడంతో పాటు తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేయడం జరిగిందన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 9 మాసాలలోనే పరిపాలన వైఫల్యం చెందిందన్నారు. తెలంగాణ ప్రజలు ఏమి కోల్పోయామో ఇప్పటికే గ్రహించడం జరిగిందన్నారు.



# నవరాత్రి ఉత్సవాలు

తరిగొప్పుల తెలంగాణ ముచ్చట్లు: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో చెన్నకేశవ ఆలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ప్రతిష్టించారు. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనం ఇచ్చారు . అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వేధ పండితులు సతీష్ శర్మ సోమేశ్వర శర్మ, బృంగి శివాజీ, మాజీ ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పోశి రెడ్డి, సందీప్, శ్రీకాంత్, శ్రావణ్ రంజిత్ రాజేష్లు పాల్గొన్నారు.

# వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** బతుకమ్మ సంబరాల్లో భాగంగా గురువారం రెండోరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొని ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెద్ద ఎత్తున ఉ ద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# 2 రోజుల్లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## - రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు, ఎస్.ఏ. పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు. డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి. 508, స్కూల్ అసిస్టెంట్లు 855, ఎల్.పి. 49, పీఈటి లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలి

## -అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలి

## -ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** జిల్లాలో గురువారం నుండి పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాములు తాండ గ్రామ పంచాయతీ లో చేపడుతున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. సర్వే లో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా మొబైల్ చేతపట్టి తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజకవర్గంలో 2 ప్రాంతాలు, ఒకటి పట్టణ, రెండోది గ్రామీణ ప్రాంతంలో ఎంచుకొని చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబం లో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక రాష్ట్రం, ఒక కార్డ్ క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులకు వివరాలు అందించి, సర్వే కు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా రఘునాథపాలెం మండల ఎంపిడిఓ అశోక్ కుమార్, తహసీల్దార్ లూథర్ విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లోహౌ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్, సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లలో అందిస్తున్న భోజనం, పిల్లలు పడుకునేందుకు డార్మెటరీ, మంచాలు, మరుగుదొడ్లు, స్నానాల గదుల లభ్యత, కుక్, వార్డెన్, హెల్త్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి వారం జిల్లాలోని వివిధ వర్గాల అభివృద్ధి అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి, భోజనం నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో భోజన పదార్థాలు, సామాగ్రి సరఫరా టెండర్ జారీ చేసే సమయంలో గత రికార్డులను పరిశీలించి అర్హులకు, నాణ్యమైన పదార్థాలు సరఫరా చేసిన వారికే అందజేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో టాయిలెట్ల నిర్వహణ స్థితిగతుల వివరాలు కలెక్టర్ తెలుసు కున్నారు. ప్రతి రోజూ టాయిలెట్లను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్ లలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు వచ్చిన ఆహార పదార్థాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి డెలివరి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల డెలివరీ, స్టోరేజిలో వీరిని భాగస్వామ్యం చేయాలని అన్నారు. హాస్టల్ లో పిల్లలకు ఎప్పుడూ తాజా భోజనం అందించాలని, నిల్వ చేసిన ఆహారం అందించకూడదని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులు కొంత సమయం ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ కల్పించాలని అన్నారు. పిల్లలు వినోదాత్మకంగా గడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్ లలో డోర్స్, కిటికీలకు వెంటనే మెష్ జాలీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల హాస్టల్స్ లో రుతుక్రమం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్ కిన్ డిస్పోజల్ పై అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రతి శాఖ పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర మంచాలు, పరుపులు ఉండాలని, తక్కువ ఉంటే అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. హాస్టల్స్ లో ఫుడ్ కమిటీ సంబంధిత విద్యార్థులతో ఏర్పాటు చేయాలని, ఫుడ్ కమిటీలో కొత్తగా చేరే పిల్లలను భాగస్వామ్యం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. దసరా సెలవులలో పిల్లలు ఉండని నేపథ్యంలో వసతి గృహాల్లో పనిచేసే వంట సిబ్బంది, వార్డెన్ లకు విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించడంపై అవసరమైన శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన అదనపు టాయిలెట్ల నిర్మాణం, ఉన్న టాయిలెట్ల మరమ్మత్తు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, ఆర్.సి.ఓ లు కత్తి వెంకట రామయ్య, కె. నాగేశ్వరరావు, ఇఇ లు పి. విన్సెంట్ రావు, ఎన్.ఎస్. రామ కోటి, డిఇ లు, ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** జిల్లాలోని గర్భిణీ మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గర్భిణీ మహిళల వైద్య సేవలపై, గ్రామంలో పారిశుధ్యం పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణి స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. సబ్ సెంటర్ల వారీగా ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని అన్నారు. జిల్లాలో 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్లకు, మెడికల్ అధికారులు, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, గర్భం దాల్చిన మహిళలను గుర్తించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రికి రిఫర్ కావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలతో ట్యాగ్ చేయాలని, ప్రసవం సమీపంలో ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తలు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో అనీమియా కేసులను గుర్తించి వారికి అంగన్వాడి కేంద్రాల ద్వారా అవసరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఎన్.సి.డి. సర్వే లో వచ్చిన ఫలితాల ప్రకారం మందుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలని, ఈ మందులను ప్రజలు వాడే విధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాలలో సర్వే నిర్వహించాలని అవసరమైన నేపథ్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల అధికారులతో సమయాన్ని తీసుకుంటూ మెరుగైన పారిశుద్ధ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -సీఎం రేవంత్ రెడ్డి






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యంహాకొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు, డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డ రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై ఆ సీరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాలపై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా కమీషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్ళు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీ.ఎం.ఓ. అధికారులు సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన సూచనలు ముందస్తుగానే అందజేయాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సీఎం తెలిపారు. 11,652 టీచర్ల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమీక్ష లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డ రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డ రకం ధాన్యం, సన్న రకం ధాన్యం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అవసరాలను పరిశీలించి మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారం రోజులలో సిద్ధం చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం అవసరమైన ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. హర్వెస్టర్ తప్పనిసరిగా పాన్ పెట్టి వాడాలని దీనిని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పరిశీలించాలని అన్నారు. అవసరమైన మేర టార్పాలిన్లు లు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 3 రోజులకు అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్టులు అప్రమత్తం కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రావద్దని అన్నారు. జిల్లాలో దాన్యం కొనుగోలుకు సంబంధించి సమస్యలు తెలిపేందుకు జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఫిర్యాదులు, సమస్యలకు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా రేవంత్ ప్రభుత్వం

### - రానివారికి 2లక్షల రుణమాఫీని పూర్తి చేస్తాం
### - గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణంలో మంత్రి తుమ్మల

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :** తల తాకట్టు పెట్టి అయినా రైతాంగానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీనీ పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గురువారం నాడు గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి తుమ్మల గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీపై మాట కూడా మాట్లాడలేదు. దేశంలో ఏ రైతు పండించని పంటలు మన రైతులు పండిస్తున్నారు. ప్రతి గింజను మార్కెట్ ధర కంటే ఎక్కువకు ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటాం. రైతును దగా చేసిన వాళ్ల మాటలు నమ్మవద్దు. మేము ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేస్తాం. సంవత్సరం లోపు రూ. 300 కోట్లతో జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తాం అన్నారు. పామ్ ఆయిలో రాష్ట్రంలో, దేశంలోనే సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో ఉండాలి. ఇతర దేశాల నుండి లక్ష కోట్లు పెట్టు ఆయిల్ కొంటున్నాము. ఇప్పటికే 11 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇంకా 11 వేల ఎకరాలకు పెంచాలి. భారత దేశానికి కావలసిన ఆయిల్ మొత్తం తెలంగాణ ఇస్తుందని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి చెప్పారని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు 1వ తేదీ నుండి అందుబాటులోకి వస్తాయి. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనేక అబద్ధపు హామీలు ఇచ్చారు. నాటి ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా రాచరికపు నిర్ణయాలు తీసుకున్నారు. శాసన సభ్యునీ హోదాలో ఇంత వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రైతు వ్యతిరేఖ చట్టాలు తీసుకువచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగం అండగా ఉంది. గత ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన పనిముట్లను వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా చిన్న, సన్నకారు రైతులకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలపై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. కవిత కోసం బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయని.. అందుకే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. గజ్వేల్ ప్రజలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నమ్మకం ఉంది. మెదక్ ఎంపీ అభ్యర్థిగా బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్.. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకుంది. ఎంపీలుగా బీజేపీని

గెలిపిస్తామని, కవితని వదిలిపెట్టాలని ముందే అమిత్ షాతో ఒప్పందం చేసుకున్నారు. ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలా అని మేము చూస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలను తప్పు దారి పట్టిస్తోంది. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రాతలు రాపిస్తూ కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం ఇంతవరకు నియోజకవర్గంలో కానీ, అసెంబ్లీలో కానీ అడుగుపెట్టలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే ఉన్నాడా లేదా అనేది ప్రశ్నగా ఉంది. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి కానీ అడ్డుపడితే ఊరుకునేది లేదని అంటూ విపక్షాలకు మంత్రి మాస్ వార్నింగ్ ఇచ్చారు.

# హెచ్‌సిఎలో అక్రమాల కేసు

## అజారుద్దీన్‌కు ఇడి నోటీసులు

**హైదరాబాద్ , తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ క్రికెట్ అసిసోయేషన్‌కు అజరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అక్రమాలు జరిగాయని నమోదైన అవినీతి కేసుల్లో ఈడీ కూడా విచారణ చేపట్టింది. అక్రమ నగదు లావాదేవీలు జరిగాయని కేసు నమోదు చేసి మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు అజహరుద్దీన్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈడీ ఎదుట హాజరయ్యేందుకు తనకు సమయం కావాలని అజరహద్దీన్ కోరినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో జూబ్లిహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో చాలా కాలంగాపాటు నిషేధానికి గురైన అజహరుద్దీన్ ..నిషేధ కాలం తర్వాత క్రికెట్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేన్ అధ్యక్షుడిగా గెలిచారు. అయితే ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. 2019 నుంచి 2023 వరకు ఆయన అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సమయంలో జరిగిన అవకతవలపై అనేక ఆరోపణలువచ్చాయి. సభ్యుల మధ్య కూడా తీవ్ర విబేధాలు రావడంతో న్యాయస్థానం జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిషన్ నియమించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై సంఘంలోనితోటి సభ్యులే ఆరోపణలుచేశారు. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు కూడా నమోదు కావడంతో ఏసీబీ విచారణ చేస్తోంది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు సాక్ష్యాలు వెల్లడి కావడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లోనే ఈడీ కూడా రంగంలోకి దిగింది. తెలంగాణ ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసుల్లో ఇరవై కోట్ల వరకూ అక్రమ లావాదేవీలు జరిగాయని గుర్తించింది. అయిత అజహరుద్దీన్ ఈడీ ఏదుటకు హాజరయ్యేందుకు తటపటాయి స్తున్నారు. కాంగ్రెస్ రాజకీయల్లో గతంలో యూపీ నుంచి ఓ సారి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. తర్వాత రాజస్థాన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి గెలవలేకపోయారు. ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం దక్కలేదు.

# ఓటర్ల తుది జాబితా విడుదల

## స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను సరఫరా చేసేందుకు అన్ని చర్యలు

## కలెక్టర్ ఆనంద్



నెల్లూరు,తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడా ఇసుకను సిద్ధంగా వుందని, ఆన్లైన్ పోర్టల్ ద్వారా బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇసుకను సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బుకింగ్స్ పెరిగే కొద్దీ ఇసుక నిల్వలు కూడా పెంచేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. త్వరలోనే ఓపెన్ రీచ్ లు కూడా అందుబాటులోకి వస్తాయని, తద్వారా మరింత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానంలో టెక్నికల్ గా ఇబ్బందులు లేకుండా వెంటనే పరిష్కరించేలా చూడాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఇసుకను ప్రజలకు సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, మైనింగ్ డిడి చంద్రశేఖర్, సెంట్రల్ డివిజన్ ఈఈ నాగరాజు, ఆర్టీవో చందన, ఆర్డీవో మలోల తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు శైలపుత్రి అలంకారంలో భ్రమరాంబ అమ్మవారు

శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా ఈ సాయంకాలం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తి శైలపుత్రి స్వరూపంలో అలంకరింపచేయడం జరుగుతుంది. ద్విభుజాలను కలిగిన ఈ దేవి కుడి చేతిలో త్రిశూలాన్ని, ఎడమ చేతిలో పద్మాన్ని ధరించి ఉంటుంది నవదుర్గాలలో ప్రథమ రూపమైన ఈ దేవుని పూజించడం వల్ల విశేష ఫలితాలు కలగడంతో పాటు సర్వత్ర విజయాలు లభిస్తాయని చెప్పబడుతుంది.ముఖ్యంగా ఈ దేవి ఆరాధన వలన కోరికలు సిద్ధిస్తాయని ముత్తైదువులకు ఐదవతనము వృద్ధి చెందుతుందని చెప్పబడుతుంది.

# మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి

గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

# స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంటరీ పై అధికారులు, ప్రజాప్రతిధులతో వర్క్ షాప్

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో స్వర్ణాంధ్ర 20 47 విజన్ డాక్యు మెంటరీని ప్రజా ప్రతినిధులు,ప్రజలు సహకారంతో తయారుచేయడానికి చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంటరీ పై అధికారులు, ప్రజాప్రతిధులతో వర్క్ షాప్ ను నిర్వహించారు. రాష్ట్రంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీ తయారు చేయుడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రాన్ని రాబోయే 25 సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో ప్రజల యొక్క సూచనలు సలహాలు తీసుకోవడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.జిల్లాలో ప్రజలందరూ స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి సూచనలు సలహాలు పొందుపరచాలని ఆయన సూచించారు. జిల్లాలో స్వర్ణాంధ్ర 20 47 విజన్ కొరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 50వేల మంది ప్రజలు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను పొందుపరిచార అన్నారు. విజన్ ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వీలై వుతుంది అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్త ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. నెల్లూరుజిల్లాలో రామయ్య పట్నం పోర్ట్ లో బిపిసిఎల్ ఆయిల్ కంపెనీ వారు సుమారు 50 వేల కోట్లతో ఆయిల్ కంపెనీ వారు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారన్నారు. జిల్లాలో ఎక్కువగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా 2047 విజన్ డాక్యుమెంటరీ తయారు చేయాలని ఆయన అధికారులు సూచించారు. విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా తక్కువ రేటుకు ప్రజలకు విద్యుత్ అందించడానికి ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఎంతోమంది విలువైన సూచనలు చేశారని ,విజన్ ప్రణాళిక ఇప్పటి నుండి మొదలు పెడితేనే రాబోయే 22 ఏళ్ళలో లక్ష్యాలు సాధించడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ మాట్లాడుతూ భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించి 2047 నాటికి ప్రపంచ మూడు అగ్రగామి ఆర్థిక శక్తులలో ఒకటిగా నిలవాలని ఆమె తెలియజేశారు. స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంటరీ విజన్ ను ప్రజలు భాగస్వామ్యంతో తయారు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ విజన్ ప్రణాళిక ద్వారా 2047 నాటికి ఉదయగిరి నియోజక వర్గ రూపు రేఖలలో మార్పు తీసుకు వస్తామన్నారు. జిల్లాలో ఉదయగిరి ప్రాంతాన్ని,పారిశ్రామికంగా టూరిజం పరంగా అభివృద్ధి చేస్తా మన్నారు. ఉదయగిరి నియోజక వర్గంలో 325 దేవాలయాలు ఉన్నాయని అవన్నీ కూడా శిథిలావస్థలో ఉన్నాయని రాబోయే రోజుల్లో దేవాలయాల ను అభివృద్ధి చేసి టూరిజం ప్రాంతంగా తయారు చేయడానికి విజన్ తయారు చేయాలని ఆయన అధికారులు కోరారు. ఉదయగిరి నియోజక వర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన విద్యను వైద్య సౌకర్యాలను అందించే విధంగా డాక్యుమెంటరీ తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడు తూ జిల్లాలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధనకు అవసరమైన ప్రణాళికలను తయారుచేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూజిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి స్వచ్ఛ ఆంధ్ర 2047 డాక్యుమెంటరీని తయారు చేయడానికి చర్యలు తీసుకున్నా మన్నారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వరివిస్తారంగా పడుతుందన్నారు. జిల్లాలో సాగుకు పనికిరాని భూములను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేస్తామని ఆమె చెప్పారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నిమ్మ పంట ఎక్కువగా ఉందన్నారు. రైతులకు ఆదాయం వచ్చే విధంగా ఉద్యాన పంటలకు వైపు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటా మని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పర్యాటక శాఖ రీజియన్ డైరెక్టర్ రమణ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. స్వర్ణాంధ్ర 2047విజన్ డాక్యుమెంటరీ తయారు చేయడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుట్టి కళాశాల ప్రతినిధి లతీఫ్ కుట్టి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు డ్రగ్స్ కు మద్యానికి బానిసలు అవుతున్నారని ఇలాంటి వాటిని రికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈక్రమంలో పాల్గొన్న ఆడిటర్ సుబ్రమణ్యం, ప్రిన్సిపల్ సి.హ్.విజయ, లక్ష్మీనారాయణ,శ్రీలత, ఖాసీం, రాధ కృష్ణారెడ్డి, తదితరులు తమ విలువైన అభిప్రాయా లను వర్క్ షాప్ లో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పొట్లూరి స్రవంతి, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఎంపీడీవోలు, ఏపీఓలు, క్షేత్రస్థాయి సిబ్బంది ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి జనార్దన్ రావు కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి గడువులోగా పూర్తి చేయాలని తీసుకోవాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్ లో నందికొట్కూరు, దొర్నిపాడు, జూపాడుబంగ్లా, అవుకు, ఉయ్యాలవాడ, తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి వున్నాయన్నారు. ఉపాధి హామీ కింద అన్ని పారామీటర్లలో దిగువ స్థానంలో ఉన్నామని క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరచుకొని కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. గతవారం లక్ష్య సాధన పై తీవ్రంగా చెప్పినప్పటికీ పురోగతి కనబడడం లేదన్నారు. హార్టికల్చర్ కింద గడివేముల, దొర్నిపాడు, సంజామల, కొలిమిగుండ్ల, ప్యాపిలి, డోన్, బేతంచర్ల మండలాలు వెనకబడి ఉన్నాయని ఏదో కారణాలు చెప్పి తప్పించుకోవడం సరికాదన్నారు. పూర్తిచేసిన పనులపై థర్డ్ పార్టీతో విచారణ చేయిస్తామన్నారు. మోడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్ ఇతర ప్రభుత్వ సంస్థల ఆవరణాలలో సంస్థాగత ప్లాంటేషన్ కింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. 55 ఫారం పాండ్లకు గాను 44 పూర్తి చేశారని అసంపూర్తిగా ఉన్న ఫారం పాండ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

# సినిమా న్యూస్



## ‘ఐఫా’లో హిందీ అంటే శివాలెత్తిన మీనా!



ఇటీవల అబుదాబీ లో -ఐఫా- వేడుకలు ఎంత వైభవంగా జరిగాయో? తెలిసిందే. సినీ తారలతో అబుదాబీ మెరిసిపోయింది. సెలబ్రిటీలంతా ఎంట్రీకి ముందు ఫోటో సెషన్లతో అదరగొట్టారు. హీరోయిన్లు అంతా ఓరేంజ్ లో మురిపించారు. సోలో గా వచ్చిన వాళ్లు సోలాగా..జంటలగా వచ్చిన వారు జంటలగా ఫోజులిచ్చారు. ఇక ఈ వేడుకలో సీనియర్ నటి మీనా కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే. మీనా నలుపు వర్ణం దుస్తుల్లో ఎంతో అందంగా ముస్తాబై వన్నె తీసుకొచ్చారు. అయితే అక్కడ ఓ జర్నలిస్ట్ మీనాని మీరు హిందీలో మాట్లాడండి అని అడిగారు. దీనికి కౌంటర్ గా మీనా ఇది హిందీ సినిమా పండగ కాదు అంటూ చెప్పారు. %-%నేను సౌత్ ఇండియన్ అయినందుకు చాలా గర్వపడుతున్నాను. అటు నార్త్ ఇండియన్, ఇటు సౌత్ ఇండియన్ సినిమా ప్రపంచాన్ని ఒక్క తాటి పైకి తీసుకొచ్చినందుకు ఐఫాకు ధన్యవాదాలు’ అని చెప్పుకొచ్చింది. అక్కడ ఆ జర్నలిస్ట్ హిందీలో మాట్లాడించి ఇది బాలీవుడ్ పండగ అన్నట్లు హైలైట్ చేయాలి? లేదా హిందీ జాతీయ భాష కాబట్టి అలా మాట్లాడాలని అడిగినట్లు అయింది. దీంతో మీనా కూడా ధీటుగా బధులిచ్చింది. దానికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. బాలీవుడ్ తో పాటు అన్ని పరిశ్రమల నటులు ఆ వేడుకలో పాల్గొన్నారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం ఇలా దక్షిణాది నుంచి అంతా హాజరయ్యారు. అన్ని పరిశ్రమల నటులకు అక్కడ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. హోస్ట్ చేసింది బాలీవుడ్ అయినా? తారంలతా కలిస్తేనే అందం. ఈసారి అబుదాబీలో మరింత ప్రతిష్టాత్మకంగా వేడుక జరిగిందంటే? అందుకు సౌత్ పరిశ్రమలు ఎంతో సహకరిస్తేనే సాధ్యమైంది.

## రష్మికలో ఆ క్వాలిటీ 19 ఏళ్లకేనా?



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా నేడు పాన్ ఇండియాలో ఓ సంచలనం. పుష్ప యానిమల్ విజయాలు అమెని అగ్ర స్థానంలో కూర్చబెట్టాయి. ప్రస్తుతం బాలీవుడ్ టాప్ స్టార్లతోనే సినిమాలు చేస్తోంది. ఇటు తెలుగు సినిమాలు చేస్తూనే బాలీవుడ్ బిగ్ స్టార్స్ తో తెలివిగా సినిమాలు చేస్తోంది. ఇదంతా పక్కన బెబితే నెట్టింట ఆమెకి ఫాలోయింగ్ పీక్స్ లో ఉంది. రష్మిక ఫోటోలు నెట్టింట ఓ రేంజ్ లో వైరల్ అవుతుంటాయి. ఇదంతా ఇప్పుడు. ఒకప్పుడు రష్మిక అంటే కేవలం కన్నడ వరకే పరిమితం. అక్కడ పెద్దగా సక్సెస్ అయింది లేదు. అమ్మడి తొలి సినిమా అంటే %-%కిరిక్ పార్టీ%-% గుర్తొస్తుంది. రక్షిత్ శెట్టి ఆమెని పరిచయం చేయడంతోనే పరిశ్రమకి రాగలిగింది. అయితే ఆమె తొలి సినిమా వేరే ఉందని తాజాగా వెలుగులోకి వచ్చింది. అమ్మడు మొదటి సినిమా పేరు గోపిలోల. అయితే ఈ సినిమా రిలీజ్ ఆలస్యమవ్వడంతో డెబ్యూ కిరిక్ పార్టీ అయింది. ప్రస్తుతం రష్మిక తన తొలి సినిమా ఆడిషన్ వీడియో ఒకటి నెట్టింట తెగ వైరలవుతుంది. అది చూసి నెటి జనులు ఆశ్చర్యపోతున్నారు. అందులో ఆమె యాక్టింగ్, మాటలు, అల్లరి నవ్వులు తెప్పిస్తున్నాయి. అలాగే డ్యాన్స్ కూడా బాగా చేసింది. డైలాగ్ చెప్పాలని డైరెక్టర్ కోరగా ఫన్నీగా డైలాగులు చెప్పేసింది. అప్పుడు తన వయసు 19 ఏళ్లు. కాలేజీ చదువుతుంది. హైట్ 5.5 ఉంటుందని చెప్పుకొ చ్చింది. తన పర్సనల్ వివరాలు చెప్పి డాన్స్ కూడా అదరగొట్టేసింది. రష్మికలో అల్లరి లక్షణాలు ఇండస్ట్రీకి వచ్చాకే నేర్చుకుందనుకున్నారంతా. కానీ తనలో ఆ లక్షణం బై బర్త్ ఉందని తెలుస్తోంది. ఇక గోపిలోల సినిమా అక్టోబర్ 4న విడుదలవుతుంది. అయితే సినిమాలో ఆమె హీరోయిన్ కాదు. ఇందులో రష్మిక నటించా ల్సిన పాత్రలో మిన్ కె చంద్రను ఎంపిక చేశారు.

## సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్



సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన రాంజానా లాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్ఫ్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. ఈ లుక్ ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్ ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ గా మారింది. సోనమ్ లుక్ కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా -వైల్డ్- అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు. స్కర్ట్ సూట్ లాయలిస్ట్‌లుగా మారుతున్న అనేక మంది ప్రముఖుల్లో సోనమ్ ఒకరు .. బ్లేజర్ ం స్కర్ట్స్ కాంబినేషన్ తో సోనమ్ ప్రత్యేకతను ఆపాదిస్తోందని పలువురు ప్రశంసించారు.

## హీరోయిన్ డెడికేషన్ కు హ్యాట్సాఫ్..!



కెరీర్ లో సక్సెస్ లేకపోతే కొంతమందికి అవకాశం వచ్చినా ఏదో వచ్చిందిలే చేసేద్దాం లే అన్నట్టుగా ఉంటుంది. ముఖ్యంగా అసలేమాత్రం ఫాం లో లేని భామలు కొన్ని ఛాన్స్ లు వచ్చినా అంతగా ఆసక్తి పెట్టలేరు. కానీ తెలుగు అమ్మాయి రీతు వర్మ వాళ్లకి భిన్నంగా ఛాన్స్ వచ్చింది అంటే చాలు దాని కోసం ప్రాణం పెట్టేస్తుంది. హిట్లు ఫ్లాపులు అనేవి కొన్నిసార్లు లక్ ని బట్టి తగులుతాయి. ఐతే సినిమాకు తాము పెట్టాల్సిన ఎఫర్ట్స్, పడాల్సిన కష్టం పడ్డాక ఒకవేళ అది వర్క్ అవుట్ కాకపోయినా సరే అందులో నటించిన హీరోలైనా, హీరోయిన్స్ అయినా పెద్దగా ఫీల్ అవ్వరు. అలాంటి కేటగిరిలోకే వస్తుంది రీతు వర్మ. ఇప్పటివరకు చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫ్లాపులే ఎక్కువ అయినా కూడా అమ్మడు ఎక్కడ కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వట్లేదు. అందుకే వచ్చిన పాత్రకు తన డెడికేషన్ చూపించి పాత్రకు కొత్త వన్నె తెస్తుంది. ప్రస్తుతం రీతు వర్మ శ్రీ విష్ణుతో శ్వాగ్ సినిమాలో నటించింది. సినిమాలో ఆమెది చాలా ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది. మూడు తరాల కథలతో వస్తున్న శ్వాగ్ సినిమాలో రీతు వర్మ కూడా రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించింది. ఐతే ముఖ్యంగా ఒక పాత్ర కోసం అమ్మడు చాలా వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. శ్వాగ్ సినిమాలో రుక్మిణి దేవి పాత్ర కోసం రీతు వర్మ చాలా బరువు తగ్గారట. సినిమా కోసమే తను చేస్తున్న పాత్ర కోసమే రుక్మిణి వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. సినిమా కోసం ఆమె చూపించే డెడికేషన్ చూసిన కొందరు ఇలాంటి వారికి తప్పకుండా సక్సెస్ రావాలని అంటున్నారు. వరుస సక్సెస్ లతో ఫాం లో ఉన్న శ్రీ విష్ణు శ్వాగ్ తో హ్యాట్రిక్ కొడతాడా.. కెరీర్ లో అసలు దూకుడు లేని రీతు వర్మ కెరీర్ లో జోష్ వచ్చేలా చేస్తాడా అన్నది చూడాలి. శ్వాగ్ సినిమాతో రీతు వర్మ తిరిగి ఫాం లోకి రావాలని ఆమె ఫ్యాన్స్ కూడా కోరుతున్నారు. అక్టోబర్ 4న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in